


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 256 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 21 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :256 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 21 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## రోడ్డు పక్కన తాటి ముంజలను ఆస్వాదించిన
# చంద్రబాబు, భువనేశ్వరి..

- కుప్పం పర్యటనకు వెళ్లిన చంద్రబాబు, భువనేశ్వరి
- తాటి ముంజలు అమ్ముతున్న వ్యక్తుల వద్ద ఆగిన చంద్రబాబు దంపతుల వాహనం
- సాక్షాత్తు సీఎం తన వద్దకు రావడంతో ఆనందంలో మునిగిపోయిన తాటి ముంజలు అమ్ముతున్న వ్యక్తులు
- కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన తాటి ముంజలు అంటూ సీఎం ట్వీట్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి గ్రామీణ జీవనశైలికి, సామాన్య ప్రజలకు తాము ఎంత దగ్గరో నిరూపించే ఒక అరుదైన, ఆహ్లాదకరమైన క్షణాన్ని పంచుకున్నారు.

- మిగతా 7లో



## ఈ నెల 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్' పద్ధతిలో టీడీపీ మహానాడు

- ఇప్పటివరకు 37 మహానాడులు విజయవంతంగా జరిగాయన్న సోమిరెడ్డి
- మోదీ పిలుపు మేరకు వర్చువల్, ఫిజికల్ పద్ధతిలో మహానాడు
- ఏపీకి చెందిన 13, తెలంగాణకు చెందిన 4 తీర్మానాలు

- మిగతా 7లో






## ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో
# నమ్మకం కలిగించండి

- బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్

ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే

- మిగతా 7లో



# తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

### పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత

- తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక

- మిగతా 7లో


# టెట్రా ప్యాక్‌లలోని వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

- టెట్రా ప్యాక్‌లు సాచెట్లలో మద్యం అమ్మకాలను నిషేధించాలని పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ సంస్థ
- పండ్ల రసాలను పోలి ఉండి తప్పుదారి పట్టేంచేలా ఉందన్న పిటిషనర్

- మిగతా 7లో



## వరంగల్ జంట హత్యల కేసు.. నిందితుడికి మరణశిక్ష



- 2024 జూలై 10న జంట హత్యలు
- చెన్నారావుపేట మండలం చింతల తండాలో ఘటన
- హంతకుడు మరణించేంత వరకు ఉరి తీయాలని తీర్పు వెలువరించిన జడ్జి

- మిగతా 7లో




## ఎడిటర్ వ్యూ

### మిత్రపక్షాల మధ్య సీట్ల లెక్కలు

వచ్చే నెల జరగనున్న నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అమితాసక్తిని రేకెత్తిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమికి అసెంబ్లీలో ఉన్న తిరుగులేని బలంతో, ఈ నాలుగు స్థానాలూ ఏకగ్రీవంగా కూటమి ఖాతాలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే అభ్యర్థుల ఎంపిక, మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలపై ఇప్పుడు చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యులు---ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, మరియు పరిమల్ నత్వానీల పదవీ కాలం జూన్ 21, 2026తో ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ నాలుగు స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సుమారు 164 మంది ఎమ్మెల్యేల బలంతో, ఒక్కో స్థానానికి అవసరమైన కోటా ఓట్లు సులభంగా లభిస్తాయి. దీంతో విపక్ష వైఎస్సార్‌సీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కూడా లేని పరిస్థితి నెలకొంది. ఈ నాలుగు స్థానాల్లో సీట్ల పంపకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనాయకత్వం మధ్య ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగినట్లు సమాచారం. అందుతున్న సంకేతాల ప్రకారం.. నాలుగు స్థానాల్లో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ తన వద్దే ఉంచుకుని, ఒకటి జనసేన కు, మరొకటి బీజేపీ కి కేటాయించే అవకాశం ఉంది. జాతీయ రాజకీయాల్లో బీజేపీకి మద్దతుగా ఉండటంతో పాటు, రాష్ట్రంలో జనసేన త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీకి కేటాయించే ఒక స్థానంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తమిళనాడులో పార్టీని బలోపేతం చేసేందుకు, ఫైర్ బ్రాండ్ నేత కె. అన్నామలై ని ఏపీ నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ హైకమాండ్ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను పార్లమెంటుకు పంపడం ద్వారా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మైలేజీ వస్తుందని ఢిల్లీ పెద్దల వ్యూహం. ఒకవేళ అన్నామలై కాకపోతే, రాష్ట్రానికి చెందిన కీలక నేత లేదా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న ఎవరైనా ఒకరికి ఈ అవకాశం దక్కవచ్చు.

జనసేన పార్టీకి దక్కే ఒక సీటు కోసం పార్టీలో గట్టి పోటీ నెలకొంది. పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితులు లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. పార్టీ కోసం ఆర్థికంగా , నైతికంగా అండగా నిలిచినందున ఆయనకు ఈ అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల కోసం ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన సీనియర్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన వారు, కీలకమైన సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం పాటించాలని టీడీపీ యోచిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటంతో, వారు అభ్యర్థిని నిలబెట్టే సాహసం చేయడం లేదు. దీంతో కూటమి ప్రకటించే నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలే 99 శాతం ఉన్నాయి. వచ్చే నెలలో నోటిఫికేషన్ వెలువడగానే ఈ ఉత్కంఠకు తెరపడనుంది. మొత్తం మీద ఈ రాజ్యసభ ఎన్నికలు కూటమిలోని మూడు పార్టీల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఉండబోతున్నాయి.

# "అంతా చైతన్యమే..?"




**ఎడిటర్, పెన్ పవర్ । తాడేపల్లిగూడెం**

తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్...
బయటకు చూస్తే సాధారణ ప్రభుత్వ కార్యాలయం...
లోపల చూస్తే చట్టం అమలు చేసే వ్యవస్థ...
కానీ...
స్థానికుల్లో మాత్రం మరో కథ నడుస్తోంది.
ఆ కథలో ఇప్పుడు కొత్తగా వినిపిస్తున్న పేరు---
"చైతన్యం..."
ప్రతి వ్యక్తి జీవితంలో ఒక నమ్మకమైన వ్యక్తి ఉంటాడు.
మన భాషలో అతడిని "రైట్ హ్యాండ్" అంటారు.
కానీ...
గూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాలనాగు -- బాదంపప్పు జోడీకి కూడా అలాంటి "చైతన్యం" ఉన్నాడని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.
ఆ చైతన్యం పేరు ఇప్పుడు స్టేషన్ చుట్టూ పెద్ద చర్చగా మారింది.
సర్టిఫైడ్ కాపీ కోసం ఐదు లక్షల డిమాండ్..?
సుమారు పది రోజుల క్రితం...
ఒక కుటుంబం విషాదంలో మునిగిపోయింది.
యాక్సిడెంట్‌లో కుటుంబ పెద్ద మృతి చెందాడు.
ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం ఎల్‌ఐసీ కార్యాలయానికి వెళ్లిన కుటుంబ సభ్యులకు---
"పోలీస్ స్టేషన్ నుంచి సర్టిఫైడ్ కాపీ తీసుకురండి..."
అని చెప్పారట.
ఆ బాధిత కుటుంబం తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిందట.
అక్కడ మొదలైంది అసలు కథ.
పెన్ పవర్‌కు అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం...
సదరు కుటుంబాన్ని నేరుగా కాకుండా "జనరల్" ద్వారా సంప్రదించి...
యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం సర్టిఫైడ్ కాపీ ఇవ్వడానికి అక్షరాల ఐదు లక్షలు డిమాండ్ చేశారట..!
విషాదంలో ఉన్న కుటుంబం షాక్‌కు గురైందని సమాచారం.
కానీ...
ఈ వ్యవహారం మరింత ముందుకు వెళ్లకముందే ఏసీబీ ట్రాప్ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఆ డీల్ అక్కడితో ఆగిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.
"చైతన్యం" -- చికెన్ వ్యర్థాల మామూళ్ల లింక్..?
ఈ కథలో మరో సంచలన కోణం బయటకు వస్తోంది.
భీమవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొన్ని చేపల చెరువులకు...
చికెన్ వ్యర్థాలను మేతగా ఉపయోగిస్తున్నారన్న విషయం తెలిసిందే.
నిబంధనల ప్రకారం అలాంటి వ్యర్థాలను వినియోగించడం నిషేధం అయినప్పటికీ...
వాటిని తీసుకెళ్లే వ్యాన్లపై కేసులు పెట్టకుండా...
నెలవారీ "మామూల్" వ్యవస్థ నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
స్థానికుల వాదన ప్రకారం...
ఈ మొత్తం వ్యవహారాన్ని "చైతన్యం" ముందుండి నడిపిస్తున్నాడట.
ప్రతి నెల స్టేషన్‌కు ఐదు లక్షల వసూళ్లా..?
పెన్ పవర్‌కు అందుతున్న సమాచారం ప్రకారం...
చికెన్ వ్యర్థాలు తరలించే వాహనాల నుంచి ప్రతి నెల భారీ మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయట.

**స్థానికంగా వినిపిస్తున్న ప్రచారం ప్రకారం---**

ప్రతి నెల అక్షరాల ఐదు లక్షలు వరకు స్టేషన్‌కు చేరుతున్నాయట..!
ఈ డబ్బుల వసూళ్ల వెనుక...
ఒక బ్రోకర్ వ్యవస్థ పనిచేస్తోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
"బంకు శ్రీను" – రింగ్ మాస్టర్..?
చికెన్ వ్యర్థాల వ్యాన్ల వ్యవహారంలో ఇప్పుడు మరో పేరు హాట్ టాపిక్‌గా మారింది.
స్థానికంగా "బంకు శ్రీను"గా పేరుగాంచిన వ్యక్తి...
ఈ మొత్తం నెలవారీ మామూళ్ల వ్యవస్థలో కీలక బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నాడన్న ప్రచారం జరుగుతోంది.
వ్యాన్ల యాజమానులతో డీల్‌లు...
డబ్బుల కలెక్షన్...
స్టేషన్‌కు సమాచారం...
అన్నీ అతడి ద్వారానే జరుగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.
మామూల్ రాకపోతే... వాహనం స్టేషన్‌లోనా..?
ఈ వ్యవహారంలో స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణలు మరింత సంచలనంగా మారుతున్నాయి.
ఒకవేళ ఏదైనా కారణంగా నెలవారీ మామూల్ రాకపోతే...
ఆ వ్యాన్‌ను తీసుకెళ్లి స్టేషన్ వద్ద నిలిపేస్తారట.
అనివార్య పరిస్థితుల్లో యాజమానులు మళ్లీ డబ్బులు చెల్లించి...
తమ వాహనాన్ని తీసుకెళ్లాల్సి వస్తుందన్న ప్రచారం జరుగుతోంది.
డెత్ కేసులు కూడా "ఆదాయ మార్గమా..?"
స్థానికుల ఆరోపణల ప్రకారం...
ఇది ఒక్క ఇన్సూరెన్స్ కేసు మాత్రమే కాదట.
డెత్ కేసుల్లో సర్టిఫైడ్ కాపీలు ఇవ్వడానికి కూడా లక్షల్లో వసూళ్లు జరిగాయన్న సమాచారం బయటకు వస్తోంది.
విషాదంలో ఉన్న కుటుంబాల బలహీనతను...
"చైతన్యం"గా మార్చుకుని డబ్బుల వేట సాగిందా..?
అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి.
క్లైమాక్స్
తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ చుట్టూ ఇప్పుడు గుసగుసలు మరింత పెరుగుతున్నాయి.
కాలనాగు...
బాదంపప్పు...
చైతన్యం...
ఈ ముగ్గురి చుట్టూ తిరుగుతున్న ఆరోపణలు ఇప్పుడు ప్రజల్లో భయాన్ని పెంచుతున్నాయి.
సర్టిఫైడ్ కాపీల నుంచి...
చికెన్ వ్యర్థాల వ్యాన్ల వరకు...
నెలవారీ మామూళ్ల నుంచి...
బ్రోకర్ నెట్‌వర్క్‌ల వరకు...
ఇది కేవలం ప్రచారమా..?
లేక నిజంగానే ఒక పెద్ద వ్యవస్థ నడిచిందా..?
ఇప్పుడు ప్రజల్లో ఒక్కటే ప్రశ్న---
ఈ "చైతన్యం" వెనుక అసలు శక్తి ఎవరు..?
పెన్ పవర్ దర్యాప్తు కొనసాగుతుంది...

**ఎపిసోడ్ -8**
**గతంలో తాడేపల్లిగూడెంలో ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో గా చేసినా ఓ వ్యక్తి తో బాదంపప్పు చాలా డీల్స్ చేశాడట... మళ్లీ ఆ వ్యక్తిని ఎమ్మార్వో గా తాడేపల్లిగూడెం రప్పించేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారట ఆ వ్యక్తి వస్తే మన బాదంపప్పు పంట పండినట్టేనట...ఇంతకీ ఎవరు ఆ వ్యక్తి ... ఏంటా కదా చూడండి రేపటి ఎపిసోడ్ -8 లో**
**తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ లో అధికారుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులు ఎవరైనా ఉంటే... నేరుగా పెన్ పవర్ కార్యాలయంలో ఈ నెంబర్ ను సంప్రదించండి :9059465965**

# ఈ ముసుగు ఎవరిది..?

**ఒకప్పుడు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమైన వేదికలు... ఇప్పుడు రాజకీయ శక్తి ప్రదర్శనలకు కేంద్రాలుగా మారుతున్నాయా..? మూడు కీలక నియోజకవర్గాల్లో వరుసగా జరుగుతున్న భారీ సభలు, కోట్ల వ్యయాలు, పెరుగుతున్న జనసమీకరణ ఇప్పుడు కొత్త అనుమానాలకు దారి తీస్తున్నాయి.**
**ఆధ్యాత్మిక సేవ పేరుతో ప్రారంభమైన ఈ ప్రయాణం... భవిష్యత్తు రాజకీయ రంగ ప్రవేశానికి వేసుకుంటున్న బలమైన పునాదా..? "సేవా కార్యక్రమాలా..? లేక రాజకీయ వ్యూహమా..?" అన్న ప్రశ్న ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది.**
**పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ నెట్వర్క్ తూర్పుగోదావరి జిల్లా నుంచి మే 20:**




ఒకప్పుడు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమైన వేదికలు...
ఇప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారుతున్నాయా..?
భారీ సభలు...
లక్షల రూపాయల ఖర్చులు...
వందలాది అనుచరులు...
ప్రత్యేక కాన్వాయ్‌లు...
మూడు కీలక నియోజకవర్గాల్లో వరుస కార్యక్రమాలు...
ఇవన్నీ ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో కొత్త రాజకీయ చర్చకు దారి తీస్తున్నాయి.
"ఇది నిజంగా ఆధ్యాత్మిక సేవేనా..? లేక రాజకీయ భవిష్యత్తుకు వేసుకుంటున్న బలమైన పునాదా..?"
అనే ప్రశ్న ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ఆధ్యాత్మిక వేదికలపై పెరుగుతున్న రాజకీయ నీడలు
ప్రారంభంలో భజనలు... పూజలు... సేవా కార్యక్రమాలుగా మొదలైన ఈ కార్యక్రమాలు... ఇప్పుడు భారీ రాజకీయ సమావేశాలను తలపించే స్థాయికి చేరుకున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.
కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సభల్లో భారీ స్టేజ్‌లు, ఎల్‌ఈడి స్క్రీన్‌లు, ప్రత్యేక వాహన కాన్వాయ్‌లు, వందలాది వాలంటీర్లు కనిపించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది.
"సాధారణ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఇంత భారీ ఏర్పాట్లు ఎందుకు..?"
అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.
మూడు నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ ఎందుకు..?
స్థానిక రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం...
కొన్ని నియోజకవర్గాల్లో వరుసగా కార్యక్రమాలు నిర్వహించడం వెనుక స్పష్టమైన వ్యూహం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఒక ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాలు...
మరో ప్రాంతంలో విరాళాల పంపిణీ...
ఇంకొక ప్రాంతంలో భారీ ఆధ్యాత్మిక సభలు...
ఈ వరుస కార్యక్రమాల ద్వారా ఒక ప్రత్యేక మద్దతు వర్గాన్ని నిర్మించుకునే ప్రయత్నం జరుగుతోందా అన్న చర్చ జోరుగా సాగుతోంది.
సేవా కార్యక్రమాలా..? లేక మాస్ మొబిలైజేషన్ వ్యూహమా..?
స్థానికంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో వేలాది మంది హాజరవుతున్నారని చెబుతున్నారు.
ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం...

**అనుచర బృందాల సమీకరణ...**

ప్రచార సామగ్రి భారీగా వినియోగించడం...
ఇవన్నీ కేవలం ఆధ్యాత్మిక సేవల కోసమేనా..? లేక భవిష్యత్ రాజకీయ రంగ ప్రవేశానికి ముందస్తు ప్రణాళికలో భాగమా..? అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.
ప్రసంగాల్లో రాజకీయ సంకేతాలా..?
కొన్ని సభల్లో జరుగుతున్న ప్రసంగాలు కూడా ఇప్పుడు వివాదానికి కేంద్రంగా మారుతున్నాయి.
ఆధ్యాత్మిక అంశాల కంటే రాజకీయ అంశాలపైనే ఎక్కువగా మాట్లాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
"వ్యవస్థ మారాలి..."
"రాజ్యాధికారం రావాలి..."
"ప్రజల పాలన రావాలి..."
వంటి వ్యాఖ్యలు సభల్లో వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.
ఈ వ్యాఖ్యలు కేవలం ప్రేరణాత్మక ప్రసంగాలా..?
లేక రాజకీయ సంకేతాలా..?
అనే చర్చ ఇప్పుడు బహిరంగంగా సాగుతోంది.
విరాళాల పంపిణీపై కొత్త ప్రశ్నలు
కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఆర్థిక సహాయాలు, విరాళాలు అందిస్తున్నారనే ప్రచారం కూడా కొత్త అనుమానాలకు దారి తీస్తోంది.
ప్రజల్లో ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్నలు:
ఈ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి..?
విరాళాల పంపిణీకి అధికారిక లెక్కలున్నాయా..?
ట్రస్ట్ ద్వారా జరుగుతున్నాయా..?
లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతోంది..?
అనే అంశాలపై స్పష్టత కోరుతున్నారు.
ఆధ్యాత్మిక ప్రభావం తర్వాత రాజకీయ ఎంట్రీనా..?
రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం...
ముందుగా ఆధ్యాత్మిక ప్రభావాన్ని పెంచుకుని... తర్వాత రాజకీయంగా రంగ ప్రవేశం చేయాలనే వ్యూహం ఉండొచ్చని చెబుతున్నారు.
ప్రజల్లో మద్దతు వర్గాన్ని నిర్మించుకుని...
సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పెంచుకుని...
తర్వాత రాజకీయంగా ప్రత్యక్షమయ్యే ఫార్ములా దేశంలో అనేక చోట్ల ఇప్పటికే కనిపించిందని వారు గుర్తు చేస్తున్నారు.
ప్రజల్లో ఒక్కటే ప్రశ్న
"ఇది నిజంగా సేవా కార్యక్రమమా..?"
"లేక రాజకీయ భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమా..?"
అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో బహిరంగ చర్చగా మారింది.
ప్రస్తుతం మూడు నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలు...
భారీ వ్యయాలు...

**సభల్లో వినిపిస్తున్న రాజకీయ సంకేతాలు...**

ఇవన్నీ ఇప్పుడు మరింత అనుమానాలకు దారి తీస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**పెన్ పవర్ పరిశోధన కొనసాగుతుంది...**

ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని కీలక అంశాలు...
ఆర్థిక లావాదేవీలు...
రాజకీయ సంబంధాలు...
అధికార వర్గాలతో ఉన్న అనుబంధాలు...

**ఎపిసోడ్ - 4లో మరిన్ని సంచలన విషయాలతో ముందుకు రానుంది పెన్ పవర్..!**

# ముఖ హాజరు రద్దు చేయాలని కలెక్టర్ కి వినతి



**దుంబ్రిగూడ,పెన్ పవర్ మే 20:**ఉపాధి కూలీల ముఖ హాజరు .( పేషియల్) విధానం రద్దు చేయాలని బుధవారం మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నిశాంతికి ఆదివాసి గిరిజన సంఘం,ఉపాధి హామీ వర్కర్స్. యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. తామర్ల సూర్యనారాయణ. ఉపాధి హామీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పోతురాజు మాట్లాడుతూ వలస నివారణకు అమలు చేసిన ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. బివిజి రాంజీ పేరుతో నూతన విధానాన్ని ప్రవేశ పెట్టడంతో ఉపాధికూలీలకు సరైన సిగ్నల్ లేక .సాంకేతిక సమస్యల కారణంగా పేషియల్ ఆబ్సెంట్ అవ్వక పోడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి కూలీల పనిదినాలు 200.రోజులు పెంచి,రోజు కూలీ రూ 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు. పి డొంబు. పి మోహన్ దాస్.కె కూడా లైకోన్. కె రాజు.కేశవరావు. దాసుబాబు. సన్యాసిరావు. తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అభినయ్ డ్రామా దాడి కేసులో తొమ్మిది మంది అరెస్ట్

### రాజకీయ ప్రయోజనం, ప్రజల సానుభూతి, మత కల్లోలం సృష్టించడమే లక్ష్యం

### ఎస్పీ అమిత్ బర్దర్

**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు /గూడెం కొత్త వీధి, పెన్ పవర్, మే 20:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంచలనం రేపిన అభినయ్ దర్శన్‌పై దాడి ఘటనకు సంబంధించి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... జీకే వీధి మండలం నీరుతోటపాలెంలో గత సోమవారం కడప జిల్లాకు చెందిన దార అభినయ్ దర్శన్‌పై దాడి జరిగినట్లు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టగా, ఇది నిజమైన దాడి కాదని, అభినయ్ తన అనుచరులతో కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారం ఆడిన డ్రామా అని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.లోతుగా విచారణ చేయగా అభినయ్ దర్శన్ మత బోధకుడు కాదని, కొన్ని సినిమాల్లో పనిచేసిన వ్యక్తి అని తెలిపారు. రాజకీయ ప్రయోజనాలు పొందడం కోసం గత మార్చి 26న కడపలో జరిగిన ప్రవీణ్ పగడాల వర్ధంతి సభలో "భరోసా పార్టీ" స్థాపించినట్లు ప్రకటించి గ్రామాల్లో పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం అరకు ప్రాంతంలోని పలు గ్రామాల్లో పర్యటించారని, ఇటీవల జీకేవీధి మండలం మొండిగడ్డ పంచాయతీలో పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల సానుభూతి సంపాదించడం, సోషల్ మీడియాలో ప్రచారం పెంచుకోవడం, రాష్ట్రంలో మత కల్లోలం సృష్టించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో అభినయ్ తన సన్నిహితులతో కలిసి ఈ దాడి నాటకానికి స్కెచ్ వేసినట్లు ఎస్పీ వెల్లడించారు.ఈ క్రమంలో డుంబ్రిగూడ మండలం పోతంగి గ్రామానికి చెందిన తంగుల వసంత్ కుమార్, తంగుల సత్యరాజు, కిండంగి ఇంద్ర కుమార్, హుకుంపేట మండలం తీటంగివలస గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్‌లకు డబ్బులు ఇచ్చి దాడి చేయాలని సూచించినట్లు తెలిపారు. డబ్బులు తీసుకున్న అనంతరం వారు ప్రణాళిక ప్రకారం దాడి చేసినట్లు విచారణలో బయటపడిందన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితులుగా కడప ప్రకాష్‌నగర్‌కు చెందిన దార అభినయ్ దర్శన్, పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన బిల్లా కిరణ్ జార్జ్, ఏలూరుకు చెందిన బెనహర్, భాను ప్రసాద్‌లతో పాటు దాడిలో పాల్గొన్న నలుగురు గిరిజన యువకులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఒకరు మైనర్ ఉన్నారని తెలిపారు.ఈ కేసుపై ఇంకా లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించి 24 గంటల్లో నిందితులను అదుపులోకి తీసుకొచ్చిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు.ఈ సమావేశంలో జీకేవీధి సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.




# జన్ భగీధారి అభియాన్ గ్రామసభలు నిర్వహణ




**జి మాడుగుల పెన్ పవర్ మే (20)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండటం, , అర్హుల గుర్తింపు లక్ష్యంగా "జన్ భగీధారి అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్ రాజు తెలిపారు. జి.మాడుగుల మండలం కే.కోడపల్లి, గేమ్మిలి సచివాలయాల్లో బుధవారం జన్ భగీధరి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం జన్మన్ పథకాలతో పాటు జన్ మన్ హౌసింగ్, ౹ావీ కిసాన్, జన్ ధన్ అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను నమోదు చేశారు. ఎంపిక చేసిన 14 గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. హెల్త్ క్యాంపులు, పోషణ స్టాల్స్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు సేవలు అందించారు. ఇతర గ్రామస్థాయి సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# కొత్తపల్లి జలపాతానికి పర్యాటకుల పోటెత్తారు





**జీ మాడుగుల, పెన్ పవర్ మే (20)** మండలంలోని కొత్తపల్లి జలపాతం బుధవారం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. సమీప ప్రాంతాల్లో జరుగుతున్న మోదకొండమ్మ జాతరకు వచ్చిన భక్తులు, సందర్శకులు జలపాతం అందాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎత్తైన కొండల మధ్య నుంచి జాలువారుతున్న జలధారలు, పచ్చని ప్రకృతి వాతావరణం సందర్శకులను ఆకట్టుకున్నాయి. యువత, కుటుంబ సభ్యులు, చిన్నారులు జలపాతం వద్ద సందడి చేస్తూ ఆనందంగా గడిపారు. కొందరు సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. పర్యాటకుల రాకతో కొత్తపల్లి పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.




# అధికారుల సహకారంతో అక్రమ కట్టడాలు.

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు.**

**అరకులోయ పెన్ పవర్ 20:**పద్మాపురం మేజర్ గ్రామపంచాయతీలో అధికారుల సహకారంతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, గ్రామపంచాయతీ అధికారుల కన్నుసన్నాల్లో బినామీ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు..నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారుల శాఖపరమైన చర్యలు చేపట్టాలని పలువురు హెచ్చరిస్తున్నారు.. వివరాలు ఇలా ఉన్నాయి..అరకులోయ నియోజకవర్గం మండలంలో పద్మాపురం మేజర్ గ్రామపంచాయతీ ఎండపల్లి వలస గ్రామంలో మితిమీరిన అక్రమ బినామీ నిర్మాణం జరుగుతుందని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ఏపీఆర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదురుగా రహదారి ఆనుకొని ఓ గిరిజననేతరుడు డూప్లెక్స్ రిసార్ట్స్ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నారని,,, అలాగే ప్రధాన రహదారి ఆనుకొని ఎండపల్లి వలస టీచర్స్ కాలనీలో కెనరా బ్యాంక్ ఎదురుగా కాఫీ హౌస్ యాజమానీ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ బినామీ నిర్మాణం నిర్మిస్తున్న వాటిపై చర్యలు చేపట్టకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ బినామి నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎండపల్లి వలస గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఏ ఒక్క నిర్మాణానికి కూడా పంచాయతీ అనుమతులు లేవని, ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న పంచాయతీ అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని పలువురు హెచ్చరిస్తున్నారు... ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ బినామీ నిర్మాణాలకు సహకరిస్తూ గిరిజననేతరులతో అధికారులు కుమ్మక్కై ముడుపులు ఆశిస్తూ రహస్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని, పలువురు ఆరోపిస్తున్నారు. పద్మాపురం పంచాయతీ అధికారులు గిరిజన చట్టాలకు తుంగలో తొక్కి 1/70 చట్టానికి వ్యతిరేకంగా ఎండపల్లి వలసలో అక్రమ బినామీ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ బినామీ నిర్మాణాలకు సహకరిస్తున్న పద్మాపురం గ్రామపంచాయతీ అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ బినామి నిర్మాణాలపై పూర్తి విచారణ జరిపించి ప్రోత్సహిస్తున్న అధికారులపై క్రమ కట్టడాలపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు వివరణ కోరగా కొన్ని నిర్మాణాలకు నోటీసులు జారీ చేశామని అయినా నిర్మాణం పనులు ఆపట్లేదని వారు తెలిపారు.. రెవిన్యూ అధికారులకు వివరణ కోరగా నిర్మాణం అనుమతుల కొరకు ఎటువంటి దరఖాస్తులు పెట్టుకోలేదని వారు స్పష్టం చేశారు.



# వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి.. పాచిపెంట ఎస్ఐ ఎల్ అర్జున్

**సాలూరు .పెన్ పవర్ .మే 20వ** పాచిపెంట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈరోజు అనగా బుధవారం యువతకు, క్రీడాకారులకు, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలపైన అవగాహన కల్పించాము. యువత క్రీడల్లో రాణించాలని సూచించడం జరిగింది. బెట్టింగ్, గంజాయి, మాదక ద్రవ్యాల జోలికిపోయి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వాచ్పెంట ఎస్ ఐ ఎల్ అర్జున్ అన్నారు .ఈ సందర్భంగా యువతను హెచ్చరించడం జరిగింది. మాధక ద్రవ్యాల సమాచారం తెలిస్తే తెలియజేయాలని తమ సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.యువత రోడ్డు భద్రతాయ నియమాలు ఉల్లంఘించి మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారిన పడి కుటుంబానికి తీరని శ్వాకాన్ని మిగల్చోద్దని ఈ సందర్భంగా వారిని హెచ్చరించడం జరిగింది.



## సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు గణపతి శర్మకు సన్మానం



**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** కోటబొమ్మాలి శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి సభ్యులుగా, అమ్మవారి పురోహితులుగా పని చేసిన కోటబొమ్మాళికి చెందిన వేదపండితులు సుసరావు గణపతిశర్మకు సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులుగా ఎంపికైన సందర్భంగా బుధవారం కొత్తమ్మతల్లి కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.
అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. సనాతన ధర్మ పరిరక్షణకు, వేద సంప్రదాయాల అభివృద్ధికి గణపతి శర్మ చేస్తున్న సేవలు అపారమైనవని పలువురు వక్తలు కొనియాడారు. ముఖ్యంగా యువతకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ, దేవాలయ సేవలో నిరంతరం కృషి చేస్తున్న గణపతిశర్మకు ఈ పదవి రావడ ఎంతో సముచితమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు, బొమ్మాళి ప్రసాదరావు, తదితరులు -పాల్గొన్నారు.

## అన్లైన్లో మందులు విక్రయాలు నిలుపుదల చేయాలి

- కోటబొమ్మాలిలో మందుల షాపులు బంద్




**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** ఆన్లైన్ ద్వారా మందులు విక్రయాలు నిలుపుదల చేయాలని కోరుతూ కోటబొమ్మాళి మండలంలో గల అన్ని మందులు షాపుల యజమానులు షాపులు మూసేసి బుధవారం బంద్ పాటించారు. ఈ సందర్భంగా కొత్తపేట జంక్షన్ నుంచి కోటబొమ్మాళి రైతు బజారు వరకు పలు నినాదాలు చేస్తు మెడికల్ షాపుల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. దీంతో మండలంలో అన్ని మెడికల్ షాపులు మూసి ఒక్క రోజు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ ర్యాలీలో మురళీ, షణ్ముఖరావు, కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దళితుల పాలిట కంసు మామ

- టిడిపి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు సింహాచలం



**టెక్కలి, పెన్ పవర్ మే 20:** మోసపూరిత వాగ్దానాలు చేసి 2019 ఎన్నికల్లో గెలిచిన జగన్మోహన్రెడ్డి అన్ని వర్గాల ప్రజలను అణగదొక్కారని, దళితులను హత్యలు చేయించి తీరని ద్రోహం చేశారని కోటబొమ్మాలి టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల సింహాచలం ఆరోపించారు. కోటబొమ్మాలి లో బుధవారం ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ దళితులకు మేనమామ అని చెప్పుకొనే జగన్ వాస్తవంగా దళితులను ఊచకోత కోసిన కంసు మామ అని ధ్వజమెత్తారు. 2019-24 మధ్య రాష్ట్రంలో పాలన సాగించిన వైకాపా ఎంతోమంది దళితులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో సుమారు 60 వేలు మంది దళితులపై దాడులు జరిగాయని తెలిపారు. 200 మందికి పైగా దళితులను కిరాతంకంగా హత్యలు చేశారని గుర్తు చేశారు. వైకాపా వారి కుటిల రాజకీయాలను ప్రజలు గుర్తుంచుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

## నందిగాం గ్రంథాలయంలో విద్యార్థులకు పాటల పోటీలు



**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** నందిగాం మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయం లో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డాన్స్ , పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్స్ సీనియర్స్ విభాగాలుగా విభజించి విద్యార్థిని, విద్యార్థులకు పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఉప్పునీటి గ్రామాలకు పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేయండి



జడ్పీ సమావేశంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి

**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** సంతబొమ్మాళి మండలం లోని పలు గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని వెంటనే తాగునీటి ఎద్దడిని నివారించాలని సంతబొమ్మాలి జడ్పిటిసి పాల వసంత రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శ్రీకాకుళం జిల్లా పరిషత్ లో జడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జడ్పీ సమావేశంలో ఆయన అధికారుల దృష్టికి తెచ్చారు. నౌపడ మరికొన్ని గ్రామాల్లో ఎక్కడ తవ్విన ఉప్పునీరే వస్తుందని జెడ్పి సీఈఓ కి వివరించారు. ఉప్పునీరు సమస్య ఉన్న గ్రామాలకు పైప్ లైన్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆయన కోరారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా కరెంట్ సబ్సిడీ లేదని, రొయ్యల ఫీడ్ ధరలు తగ్గిస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, హాస్టల్ పనులు వేగవంతంగా జరిగేవని అన్నారు. పాఠశాలలో ప్రారంభమయ్యే సమయానికి అన్ని మౌలిక వసతులు సిద్ధంగా ఉండేవని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనిపించడం లేదని, పాఠశాలలలో బాత్రూం ట్యాపులు కూడా సరిగా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలని సభలో మాట్లాడుతూ జడ్పీ సీఈఓ కి ఆయన వినతి పత్రం అందించారు.

# గాజువాక లో ఐటీ అభివృద్ధికి పల్లా ప్రత్యేక శ్రద్ధ



**-యారాడ లో 450 ఎకరాల భూమిని ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన**
**-కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష**
**-స్టీల్ ప్లాంట్, జి.వి.ఎం.సి వీ.ఎం.ఆర్.డీ ఏ, గంగవరం పోర్టు సమస్యలపై పల్లా దశ,దిశానిర్ధేశం**

**గాజువాక: పెన్ పవర్,మే :**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గాన్ని భవిష్యత్తులో ఐటీ మరియు పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలు, అభివృద్ధి అంశాలపై సవివరంగా చర్చించారు. రెండు గంటల పాటు సాగిన సమావేశంలో గాజువాకలో ఐటీ రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ ఐటీ పెట్టుబడులు తీసుకురావడంలో కృషి చేస్తున్న నేపథ్యంలో గాజువాకలో కూడా ఐటీ రంగాన్ని విస్తరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. యారాడ కొండపై ఉన్న సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి, ఆగనంపూడి వద్ద రెఫ్రాక్టరీస్కు సంబంధించిన 175 ఎకరాల భూమి ఐటీ రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలుగా ఉన్నాయని సమావేశంలో ప్రతిపాదించారు. ఈ భూములను ఐటీ, నాలెడ్జ్ మరియు టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు వినియోగిస్తే స్థానిక యువతీ యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మొత్తం సుమారు 600 ఎకరాల భూమిని ఐటీ అభివృద్ధికి అనువుగా పరిశీలించాలని అధికారులను కోరారు.
ఉక్కు నిర్వాసితుల సమస్యలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. స్టీల్ ప్లాంట్--సనివాడ మధ్య బౌండరీ వాల్ వివాదం చాలా కాలంగా కొనసాగుతోందని పేర్కొంటూ, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఉక్కు కర్మాగారం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితుల సమస్యలు ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామందికి ఇప్పటికీ ప్లాట్లు కేటాయించలేదని, ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఇళ్ల పంపిణీ, డౌట్ఫుల్ ఆర్-కార్డ్స్ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గతంలో ఎంతమందికి పట్టాలు ఇచ్చారు, ఎంతమందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు, ప్రస్తుతం ఎంత భూమి ఆక్రమణలకు గురైంది, ఇంకా ఎంతమంది స్థలాల కోసం వేచి ఉన్నారు వంటి అంశాలపై పూర్తి స్థాయి రికార్డు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉక్కు భూసేకరణ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఇంకా ఎంతమంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో పూర్తి వివరాలు తక్షణమే సమర్పించాలని కోరారు. విశాఖ విమల విద్యాలయానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.
గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్యలు, జెట్టి నిర్మాణంపై చర్చించారు.గంగవరం పోర్టు పరిధిలోని నిర్వాసితుల సమస్యలపై కూడా విస్తృత చర్చ జరిగింది. గంగవరం పోర్టుకు సంబంధించిన జెట్టి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఫీజిబిలిటీ రిపోర్ట్ ఏ దశలో ఉందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఉపాధి ప్యాకేజీ కింద సుమారు 400 మందికి డబ్బులు చెల్లించినట్లు చెబుతున్న నేపథ్యంలో, ఆ వివరాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. అలాగే గంగవరం నిర్వాసితుల జీవనభృతి, పరిహారం అంశాలను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.
వీఎంఆర్డీఏ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, ఫార్మా కాలనీకి సంబంధించిన ఏపీఐఐసీఅంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీలలో ఇంకా సుమారు 300 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉందని నిర్వాసితులు చెబుతున్నారని, రెండు దశాబ్దాలుగా వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. వీరిలో కొద్దిమంది నకిలీ లబ్ధిదారులు ఉంటే వారిని తొలగించి అసలైన నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే అదనపు భూమి అవసరంపై ప్రభుత్వం స్థాయిలో చర్చించి కేటాయింపులు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.జీవీఎంసీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలతో పాటు అర్బన్ ప్రాంతాల్లో ముంపునకు గురికాకుండా ఉన్న గెడ్డలు, పిల్లకాల్వలను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని పరిశీలించాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. మూడు దశాబ్దాల క్రితమే గెడ్డలు, వాగుల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సుమారు 6 వేల కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ను కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల పేరుతో చెరువులు, గెడ్డలు కాని ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలను ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారికి క్రమబద్ధీకరణ చేసి సొంత గూడు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గాజువాకలో ఇళ్లు నిర్మించుకుంటున్న పేద వర్గాలను కొంతమంది మీడియా ముసుగులో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
లైబ్రరీలకు కేటాయించిన భూములు కోర్టు పరిధిలో ఉన్నాయని అధికారులు చెబుతున్న నేపథ్యంలో, ఆ అంశాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పూర్తి వివరాలు అందించాలని కోరారు. ప్రజలకు నేరుగా సంబంధం ఉన్న సమస్యలను పెండింగ్ లో ఉంచకుండా శాఖల మధ్య సమన్వయంతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసిన పల్లా శ్రీనివాసరావు
గాజువాక నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన, నిర్వాసితుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## కింజరాపు కుటుంబం రుణం తీర్చుకోలేనిది



**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామం లోని ధర్మ కోనేరు చెరువు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాలు మేరకు జరుగుతున్న ధర్మ కోనేరు పనులను బుధవారం మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తిలారు గ్రామం ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి , కింజరాపు కుటుంబానికి ఋణ పడి ఉండాలని తిలారు గ్రామ ప్రజానీకానికి రామకృష్ణ కోరారు. ఇంకా ఎన్నో ఏళ్లు నుంచి అభివృద్ధి చేసుకుంటూ వస్తున్న నేపథ్యంలో తిలారు గ్రామ ప్రజల కోసం ఏ కార్యక్రమం అడిగినా వెంటనే మంజూరు చేయించిన ఘనత మన నాయకుడు కింజరాపు అచ్చెన్నాయుడుదే అని చెప్పకతప్పదన్నారు. గ్రామం తరుపున మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ గ్రామం ఎల్లప్పుడూ మీ కుటుంబ తోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం



**కూర్మాన పాలెం పెన్ పవర్,మే20:**జీవీఎంసీ87వ వార్డ్ పరిధి సిదర్ధనగర్ కి ఆనుకొని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఎంపీ శ్రీ భరత్ నిధులు 20 లక్షల రూపాయలతో శెట్టిల్, వాలీబాల్, ప్రో కబాడీ కోర్టులు నిర్మాణపు పనులను మాజీ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి జరుగుతున్న పనుల్లో నాణ్యత తగ్గకుండా చూడాలని త్వరలో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రజలకు అంకితం చేయబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, కనకసత్యం, బొండా నూకరాజు. సిద్ధార్థ నగర్ అప్పారావు. దొడ్డి అప్పారావు. సురేష్.కార్తీక్. తదితరులు పాల్గొన్నారు

## పురుగులు మందు తాగి వ్యక్తి మృతి

**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** నందిగాం మండల కేంద్రం లోని బంధువులు ఇంటికి వచ్చిన తొగరాన ఆదినారాయణ (55) అనే వ్యక్తి బుధవారం పురుగులు మందు తాగి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే వజ్రపుకొత్తూరు మండలం దేవునల్లాడ గ్రామానికి చెందిన ఆదినారాయణ మద్యానికి బానిస అయ్యాడు. ఆదినారాయణ మద్యం సేవించి నందిగాం లోని బంధువుల ఇంటికి వచ్చాడు. బంధువులు కోపగించుకోవడంతో పురుగుల మందు తాగాడు. వాంతులు అవుతుండడంతో బంధువులు 108 వాహనంలో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని, కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## వేడుకగా ఆలయ వార్షికోత్సవం



**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** నందిగాం మండలం హర్షబాడ పంచాయతీ సవర రామకృష్ణాపురంలో వెలసిన అన్నపూర్ణదేవి సహిత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ 13వ వార్షికో బుధవారం ఘనంగా నిర్వహించారు ఉదయం ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర వీధుల్లో ఊరేగించి విశేష పూజలు జరిపారు. మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఫల్గుణరావు, ఒట్టికూల దుర్యోధనరావు దంపతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.


# పి జి ఆర్ ఎస్ లో వచ్చిన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు.

**జిల్లా కలెక్టర్ నిశాంతి.**



**డుంబ్రిగూడ: పెన్ పవర్ , మే 20:** పి జి ఆర్ ఎస్ లో వచ్చిన వినతులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పదని అల్లూరి జిల్లా కలెక్టర్ టి నిశాంతి హెచ్చరించారు. స్థానిక మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్పందన కార్యక్రమంలో పలు సమస్యలపై మొత్తం 88 అర్జీలు వచ్చాయి .వాటిలో
రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, సరిహద్దు వివాదాలకు సంబంధించి 10 అర్జీలు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి పంచాయతీ రాజ్, ఉపాధి హామీ, విద్యుత్, త్రాగునీరు, రోడ్స్, అంగన్వాడి బిల్డింగ్స్, ఇతర సంక్షేమ పథకాలు వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 78 అర్జీలు దాఖలయ్యాయి. వచ్చిన ఫిర్యాదులపై శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అర్జీదారు ఇచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని
అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులు అర్జీదారులతో మాట్లాడి సమస్యను సున్నితంగా పరిశీలాంచే దిశగా తీసుకురావాలని చెప్పారు. సమస్యను తిరస్కరించినప్పుడు ఖచ్చితంగా సమస్యపై లబ్ధిదారునికి వివరించాలని,సమస్య ఎందుకు పరిష్కారం కాదో ఆ సమస్య యొక్క వివరాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు.

అర్జీ ధరుని సమస్యలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసినప్పుడు ఐవీఆర్ఎస్ లో నెగిటివ్ రాదని, అర్జీదారని పిటిషన్లు గడువులోగా పరిష్కరించక పోగా వారితో సక్రమంగా మాట్లాడకుండా, సమస్యను పరిష్కరించకుండా, ఉన్నందువల్లే అర్జీలు పదేపదే రిపీట్ అవుతున్నాయని అధికారులు గమనించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠరావు, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, ఐటీడీఏ ఏపీవో, జిల్లా, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యం: జనసేన నాయకుల పిలుపు



**చింతపల్లి, పెన్ పవర్, మే 20**: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు.చింతపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జనసేన నాయకులు వంతల సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్రె వీర వెంకట్, జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమిలో భాగమైన టిడిపి, బీజేపీ పోటీ చేసే స్థానాల్లో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించాలని, అలాగే జనసేన పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో నాయకులు, కార్యకర్తలు నిరంతరం పని చేయాలని సూచించారు. ప్రజల అవసరాల కోసమే మనమంతా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి పంచాయతీ జనసేన అధ్యక్షుడు సుర్ల వీరేంద్ర కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణమూర్తి, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ముట్టడం బాలరాజు, జనసేన యూత్ అధ్యక్షుడు గాజుల శ్రీను, పెదపాడు పంచాయతీ అధ్యక్షుడు రామకృష్ణ, వంతల శ్రీను, చల్లంగి శ్రీను, పట్టుకూరు జయరాజు, పాంగి శ్రీను, గేమెల కృష్ణారావు, మనోహర్, మాజీ సర్పంచ్ కృష్ణవంశీ, పాంగి కృష్ణ, జగన్, సూర్యనారాయణ, గబులంగి గణేష్, చిన్నారావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి......

**మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్.....**




**నాతవరం,పెన్ పవర్ (మే20):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని నాతవరం ఎంపీడీఓ ఎంఎస్ శ్రీనివాస్ కోరారు.మండలంలోని ఎం.బెన్నవరం పంచాయతీలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపథం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామ వీధులు, కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించడం, పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కలిగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు.
అనంతరం గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న చెత్త వర్గీకరణ, వ్యర్థాల నిర్వహణ విధానంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఉంటే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని, వ్యాధులు కూడా తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు కే. మూర్తిబాబు, కూర్మారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవదత్తు, హౌసింగ్ ఏఈ జోగారావు, పంచాయతీ కార్యదర్శి ఎ. కృపారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం, దుప్పట్ల పంపిణీ......



**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు అప్పన్న ఎన్ ఎస్ జి.దొరబాబు.....**


**నాతవరం,పెన్ పవర్ (మే20):** నర్సీపట్నం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు అప్పన ఎన్ఎస్‌జి.దొరబాబు మంగళవారం నాతవరం మండలం ఏపీ.పురం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తనాయుడుపాలెం గ్రామాన్ని సందర్శించారు.రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయి,స్వయంగా గాయపడి సుమారు 10 నెలలుగా పనులు చేయలేని పరిస్థితిలో ఉన్న జనసేన సభ్యుడు నక్క అప్పలస్వామి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు,సామాజికవేత్త అర్లంకి రాజబాబు ద్వారా కుటుంబ పరిస్థితి దొరబాబుకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించినట్లు తెలిపారు.అదేవిధంగా కొత్తనాయుడుపాలెం,గుర్రంపేట గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు జనసేన నాయకులు దొరబాబు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కొత్తనాయుడుపాలెంలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొనడంతో పాటు, శుద్ధ జల సరఫరా నీటి నాణ్యత బాగోలేదని, దీని వల్ల గ్రామంలో ప్రజలకు మోకాళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వివరించారు.దీనిపై స్పందించిన దొరబాబు మాట్లాడుతూ తాగునీటి సమస్యను సంబంధిత ఎంపీడీఓతో పాటు స్థానిక శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల యూత్ అధ్యక్షులు బైన మురళి,లంక సతీష్, ఈరుడి బద్రి,పోతల గణేష్,మారిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**గాజువాక పెన్ పవర్,మే20:** నిత్యం రద్దీగా ఉండే కొత్త గాజువాక కూడలిలో ట్రాఫిక్ నియంత్రణకై ట్రాఫిక్ సీఐ హుస్సేన్ ప్రత్యేక నిబంధనలతో కూడిన సూచనలు చేశారు.గాజువాక జంక్షన్ వద్ద ప్రతిరోజూ ఉదయం 6.00 గంటల నుండి 9.00 గంటల వరకు రోజువారీ కూలీ పనుల కోసం అధిక సంఖ్యలో కార్మికులు గుమికూడి నిరీక్షిస్తున్నారని. ఈ కారణంగా అదే సమయంలో పాఠశాలలు, కార్యాలయాలు వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

సమస్య యొక్క తీవ్రతను గుర్తించిన గాజువాక ట్రాఫిక్ పోలీసు శాఖ. రోజువారీ కూలీల నిరీక్షణ స్థలాన్ని న్యూ గాజువాక జంక్షన్ నుండి సమీపంలోని జింక్ గేట్ ప్రాంతానికి తరలించింది .రోజువారీ కూలీలు న్యూ గాజువాక జంక్షన్ వద్ద గుమి గుడకుండా, కేవలం జింక్ గేట్ వద్ద మాత్రమే కూలీ పనుల కోసం నిరీక్షించ వలసిందిగా కోరారు.న్యూ గాజువాక జంక్షన్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసు శాఖ చేపట్టిన ఈ చర్యకు కార్మికులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కామాక్షినగర్ కు విద్యుత్ వెలుగు



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 20** :జీవీఎంసీ 13 వ వార్డు కామాక్షి నగర్ లో జీవీఎంసీ స్మార్ట్ సిటీ నిధులతో 8 నెలలు క్రితం విద్యుత్ స్తంభాలు వేశారు.అప్పటినుండి విద్యుత్ దీపాలు అమర్చకపోవడంతో కామాక్షి నగర్ కమిటీ వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసినరావు కు తెలియజేశారని,. ఆయన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన అధికారులతో మాట్లాడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.జీవీఎంసీ వీధి దీపాల ఎలక్ట్రికల్ డి ఇ అన్నంనాయుడు సిబ్బందితో దీపాలు నచ్చినట్లు వార్డు అధ్యక్షుడు తెలియజేశారు.

# స్కూటీ అదుపుతప్పి వ్యక్తి మృతి



**సీలేరు, పెన్ పవర్, మే 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు రోడ్డులోని రోశ్యగూడ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం... ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి స్కూటీ అదుపుతప్పి రోడ్డుపక్క గోతిలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన స్థానిక గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ పరిశీలించిన ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ బాబ్జి, వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడు పాసాల జయరాజు (57)గా గుర్తించారు. ఆయన గుంటూరు జిల్లా పిరంగిపురం మండలం రాశులుపేట గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మారుమూల గ్రామాల్లో "జన్ భగీదారి అభియాన్"

**మఠం భీమవరం, వాలు గూడెం, చీడికోట, ఉడత గ్రామాల్లో**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 20 :** మండలంలోని అతి మారుమూల పంచాయితీ మఠం భీమవరం జన్ భగీదారి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభ రాజు వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న పథకాలు, అందుతున్న సేవలు, అందవలసిన సేవలపై ఆరా తీశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి వివిధ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు నేరుగా చేరవేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్య ఉద్దేశం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మఠం భీమవరం, వాలు గూడెం, చీడికోట, ఉడత గ్రామస్తులు పాల్గొన్నారు.

## తక్కువ నీటి యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు.



**టెక్కలి, పెన్ పవర్ మే 20 :** తక్కువ నీటి యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు పొందే విధంగా, కూరగాయలు విత్తనాలు ఇత్తే విధానం పై కోటబొమ్మాళి మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కొంతమంది రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా విత్తనాలను విత్తన గుళికలుగా చేసి పొలంలో నాటించారు. ఇలా చేయడం వల్ల విత్తనాలు కొద్దిపాటి వర్షానికే మొలకలు వచ్చి నేలను కప్పి ఉంచడం జరుగుతుందన్నారు. విత్తన గుళికల్లో వాడే పదార్ధాలు బీజామృతం, బంకమట్టి, ఘణజీవామృతం, బూడిద. విత్తనం పై పదార్ధాలతో ఐదు రెట్లు అయ్యేలా చేసి పొలంలో నాటుకోవాలన్నారు. ఈ విదంగా చేసి పొలంలో నాటుకోవడం ద్వారా పక్షులు తినలేవు చీమలు, పురుగులు విత్తనానికి హానిచేయవనీ అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక రకాలైన అనుములు, అలసందలు, గోరుచిక్కుడు, కందులు, ఆముదాలు విత్తనాలను విత్తన గుళికలుగా చేసి పొలంలో నాటడం ద్వారా సకాలంలో వర్షాలు పడక పోయినా పై విత్తనాలు సజీవంగా ఉంటాయని అలాగే నేలను కప్పి ఉంచుతాయినీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వివరించారు. రైతుల సహకారంతో రైతుల పొలాల్లో విత్తన గుళికలు నాటామన్నారు

## ఆదిత్య లో ప్రశాంతంగా ముగిసిన ఎ.పి.ఈ.ఎ.పి సెట్ - 2026 ఎగ్జామ్స్





**గండేపల్లి, పెన్ పవర్, మే 20:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఎ పి ఈ ఎ పి సెట్ -2026 ఆన్లైన్ ఎగ్జామ్స్ ఈ రోజు తో ప్రశాంతంగా ముగిసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్ లో ఉదయం 9-00 నుంచి 12-00 వరకు నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలకు 379 గాను 340 హాజరు కాగా 39 మంది హాజరు కాలేదు. అదేవిధంగా మధ్యాహ్నం 2-00 నుండి 5-00 గంటల వరకు నిర్వహించినఆన్లైన్ పరీక్షలకు 379 మందికి గాను 348 మంది హాజరు కాగా 31 మంది హాజరు కాలేదు. ఈ ఆన్లైన్ ఎగ్జామ్స్ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆదిత్య యూనివర్సిటీ పూర్తి ఏర్పాట్లను చేసింది. బస్సు ల ద్వారా బ్యాటరీ వెహికల్స్ ద్వారా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వారం రోజులు ఎ.పి.ఈ.ఎ.పి సెట్ ఎగ్జామ్స్ కోసం విద్యార్థుల వెంట వచ్చిన తల్లితండ్రులకు డా. ఆర్. గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ రెండు సెషన్ లలో ఇంజనీరింగ్ విద్య విధి విధానాలు మరియు వివిధ రకాల కోర్సులు గురించి వివరిస్తూ సాగిన అవగాహన సదస్సులు ఎంతో విజ్ఞానదాయకంగా సాగాయి.. ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ విద్య పట్ల చక్కటి దిశానిర్దేశం చేసే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషదాయకం అని ఆదిత్య యూనివర్సిటీ వారికి తల్లిదండ్రులు సంతృప్తి తెలుపుతూ చాలా ఎగ్జామ్ సెంటర్లలో తల్లిదండ్రులకు వేచి ఉండటానికి కూడా సరైన సదుపాయాలు లేని పరిస్థితుల్లో ఆదిత్య యూనివర్సిటీ యాజమాన్యం విశాలమైన ఏ.సి ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి తల్లిదండ్రుల సమయాన్ని విజ్ఞానదాయకంగా మలిచేందుకు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ ఎగ్జామ్స్ కు చీఫ్ సూపరింటెండ్ గా ఆదిత్య ప్రో. వైస్ ఛాన్సలర్ డా. ఆదిరెడ్డి రమేష్ వ్యవహరించగా, డా.పి.శివ సత్యప్రసాద్, ప్రో.టి.శ్రీనివాసులు, ప్రో.వీర ప్రసాద్ కో.ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

## ఆర్యవటంలో విద్యార్థుల నమోదు డ్రైవ్ నిర్వహణ



**కాజులూరు, పెన్ పవర్,మే 20:** మండల పరిధిలోని ఆర్యవటం గ్రామంలో బుధవారం విద్యార్థుల నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం నలుగురు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో,మరో ఇద్దరు ప్రైవేట్ పాఠశాలల్లో చేరినట్లు అధికారులు తెలిపారు.గొల్లపాలెం కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 పి.జాన్ పాల్గొని నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్ ఎస్ బి సుశీల మణి, ఉపాధ్యాయ సిబ్బంది కూడా పాల్గొని తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ప్రతి చిన్నారికి విద్య అందేలా నమోదు కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎంఈఓ-2 పి.జాన్ తెలిపారు.

# నేడు (మే 21) అంతర్జాతీయ "టీ" దినోత్సవం



**గండేపల్లి, పెన్ పవర్, మే 20:**ఏ సమయమైనా.. సందర్భం ఏదైనా.. ప్రతీ ఒక్కరికి సర్వసాధారణమైన అత్యంత ఇష్టమైన పానీయం.. "టీ"

టీ లవర్స్ చాలా మంది ఒక్క పూట కూడా 'టీ' లేకుండా ఉండలేరు. చాయ్ అంటే పడిచచ్చే వారు ఆహారం లేకపోయినా పర్వాలేదు టీ ఉంటే చాలు అనే వారు చాలా మందే ఉన్నారు అంటే అతిశయోక్తి కాదు.. గురువులకు టీ పై గురి ఎక్కువ.. పెద్దలు సరదా కబుర్ల కు టీ తోడు ఉండాలి... ప్రేమికులు సరదాగా కలుసుకోడానికి టీ తోనే సావాసం.. స్నేహితుల ముచ్చట మధ్యలో టీ ఉండాల్సిందే... టీ ప్రియులు ఎటువంటి ఇబ్బంది పడకుండా.. నేడు అడుగడుగునా.. టీ టైం.. టీ హౌస్... టీ టాక్ ... ఛాయ్ ..వి.. చిత్రం.. ఛాయ్ బిస్కెట్.. ఛాయ్.. సమోసా.. అంటూ రకరకాల పేర్లతో టీ షాప్ లు ప్రతీ చోట వెలిశాయి.. ఇంటర్నేషనల్ టీ డే సందర్భంగా కొన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం...

"టీ" అనగానే అందరికీ వెంటనే ఒక ఆహ్లాదకరమైన అనుభూతి గుర్తుకు వస్తుంది. టీ తాగనివారు అరుదుగా కనిపిస్తారు. కొందరు పొద్దున్నే లేచిన వెంటనే టీ తాగకపోతే.. ఇతర పనులు అస్సలు చేయలేరు. ఇటీవల రోజుల్లో టీ కి చాలా ప్రాముఖ్యత పెరిగింది. పూర్వ కాలంలో ప్రత్యేక సందర్భాల్లో లేదా ప్రత్యేక అతిథులు వచ్చినప్పుడు టీ అందించేవారు. కానీ ఈ రోజుల్లో ఇది రోజువారీ పానీయంగా మారింది. టీ దొరకని ప్రాంతం ఇండియాలో మీకు కనిపించదేమో. అలా టైమ్ పాస్ కోసం బయటకు వెళితే.. అనేక రకాల రుచికరమైన టీ దుకాణాలు కనిపిస్తాయి.

కొన్ని ప్రాంతాల్లో టీ కోసం మీరు చాలా సేపు వెయిట్ చేయాల్సి ఉంటుంది. టీని రుచి చూడాలంటే మీరు లైన్‌లో వేచి ఉండాల్సిన దుకాణాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లోనూ ఇలాంటివి దర్శనమిస్తాయి. టీకి రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవం జరుపుకుంటారు. ఇప్పుడు చాలా రకాల ఖరీదైన టీలు మార్కెట్‌లో సులువుగా లభిస్తున్నాయి. టీ గురించి మీకు తెలియని కొన్ని వాస్తవాలు ఇక్కడ ఉన్నాయి.. చదవండి

ప్రపంచంలో అత్యంత సాధారణంగా వినియోగించే పానీయాలలో టీ రెండోది.

టీ అనేది మొదటిసారిగా 1400లలో చైనా చక్రవర్తి ఉపయోగించారని చెబుతారు.

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే టీలో రెండు రకాలు ఉన్నాయి. ఒకటి చైనాలో సాధారణంగా ఉపయోగించే టీ, మరొకటి భారతదేశంలో అస్సాం, డార్జిలింగ్ వంటి కొండ ప్రాంతాల్లో పెరిగే టీ మొక్కలు.

6 రకాల నమూనాలు టీలో ఉన్నాయి. నలుపు, తెలుపు, ఆకుపచ్చ, పసుపు, ఊలాంగ్ టీ అంతేకాకుండా.. స్వచ్ఛమైన టీని సాధారణంగా చైనాలో ఎక్కువగా ఉపయోగిస్తారు.

ఈ రకాలు అన్ని ఒకే మొక్క నుండి వచ్చినప్పటికీ, వాటి ప్రాసెసింగ్ పద్ధతులు భిన్నంగా ఉంటాయి. వాటి రుచులు భిన్నంగా ఉంటాయి.

టీ మొక్క నుండి వైట్ టీ తయారు చేస్తారు. ఇది మరింత ప్రాసెస్ చేస్తారు. ఈ రకమైన టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

సాధారణంగా గ్రీన్ టీ ఆకులు శీతాకాలంలో పండించరు. ఎందుకంటే ఇది శీతాకాలంలో ఎక్కువ ఆక్సీకరణ శక్తిని కలిగి ఉంటుంది. వేసవి తర్వాత ఎక్కువ పండుతుందని చెబుతారు.

పసుపు టీ కూడా కొంత వరకు ఆక్సీకరణం చెందదు, కానీ దాని ప్రాసెసింగ్ పద్ధతి కొద్దిగా భిన్నంగా ఉంటుంది.

బ్లాక్ టీ అనేది ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే టీ, దాని రుచికి ప్రసిద్ధి చెందింది.

ఊలాంగ్ అనేది ఒక రకమైన టీ, ఇందులో గ్రీన్ టీ కూడా ఉంటుంది. ఈ పద్ధతిలో పెద్ద టీ ఆకులు తెంచి, టీ తయారు చేస్తారు. కానీ ఇందులో 70 శాతం మాత్రమే పాక్షికంగా ప్రాసెస్ చేస్తారు.

ప్యూర్ అనేది ఒక ప్రత్యేకమైన టీ, దీనిని చైనా టీ అని పిలుస్తారు. చైనాలో తయారు చేస్తారు. ఈ పద్ధతిలో, టీని కేక్ రూపంలో నిల్వ చేస్తారు. కొన్ని సంవత్సరాల తర్వాత దాని రుచి తరచుగా మారుతుంది. భిన్నంగా ఉంటుంది. ఈ మోడల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన టీ మోడల్.

ఖరీదైన టీ అంటే కీటకాలు, పాండాల నుండి తయారైన టీ. వాటి మలం నుంచి కూడా టీని తయారు చేస్తారని చెబుతారు. ఇది చైనాలో చాలా ప్రజాదరణ పొందిన పద్ధతి. ఇవి "టీ" గురించి కొన్ని వాస్తవాలు. టీ ప్రియులందరికీ ప్రపంచ టీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు. - తోటకూర గంగాధర్., జాతీయ పర్యావరణ మిత్ర

## కాకినాడ కలెక్టరేట్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కర్టెన్ రైజర్ కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్,మే 20:** అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై)-2026 సందర్భంగా కాకినాడ కలెక్టరేట్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆయుష్ అధికారి (ఇన్‌చార్జ్) డా. మొహమ్మద్ షహ్జాద్ అలీ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు మే 20 నుంచి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా "యోగ మాసం" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిరోజూ యోగా, వై-బ్రేక్ యోగా సెషన్లు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, మండల కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో యోగా పోటీలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అవగాహన కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎన్‌వైకే వాలంటీర్లు, పీఈటీలు, యోగా సంస్థల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు, సమాచార ఌ ప్రజాసంబంధాల శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 21న "ఆయుష్ బుక్‌లెట్-2026" ఆవిష్కరణతో పాటు 150 ఆయుష్ డిస్పెన్సరీల ప్రారంభోత్సవాలు, కొత్త సమగ్ర ఆయుష్ ఆసుపత్రులు, ఆయుష్ కళాశాలల శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్ర స్థాయి ప్రధాన యోగా కార్యక్రమం జూన్ 21న అమరావతిలోని ఏపీసీఆర్‌డీఏ కార్యాలయంలో సుమారు 10 వేల మంది పాల్గొనేలా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ ఆరోగ్య మందిరాల వైద్య అధికారులు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.డా.ఎం.నిరాజ, డా. మాధవి,డా.ప్రసూన,డా.ప్రియాంక, డా.విజయలక్ష్మి,డా.జె.మాధురి,డా. అరుణ జ్యోతి తదితరులు హాజరయ్యారు.యోగ మాసం కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు,యోగా సంస్థలు,ప్రజలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని డా.మొహమ్మద్ షహ్జాద్ అలీ కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి






**కాకినాడ, పెన్ పవర్, మే 20:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వభారత్ జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పీజీఆర్ఎస్ అమలుపై జిల్లా అధికారులకు ప్రత్యేక పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జాయింట్ కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు పాటించాల్సిన విధానాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సంతృప్తికరమైన, సమగ్రమైన పరిష్కారాలను అందించే వ్యవస్థే సుపరిపాలనకు ప్రతిబింబమని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అధికారులు అంకితభావంతో ఫిర్యాదులను పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. ప్రతి అధికారి కార్యాలయానికి వచ్చిన వెంటనే మొదటి పది నిమిషాల్లో పీజీఆర్ఎస్ పోర్టల్‌ను పరిశీలించి నమోదైన ఫిర్యాదులు,వాటి పరిష్కార ప్రగతిని సమీక్షించాలని తెలిపారు. నిర్దిష్ట గడువులోపే ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో వ్యవహార శైలిలోనూ,విధాన పరమైన అంశాల్లోనూ ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వవద్దని సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చూపే చొరవే వారి పనితీరుకు గీటురాయిగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో పెర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లలో ఈ అంశాన్ని కూడా చేర్చనున్నట్లు వెల్లడించారు.అనంతరం పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వాసుదేవరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, నివారించాల్సిన పొరపాట్లపై అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 ప్రారంభం



**కాకినాడ, పెన్ పవర్,మే 20:** జిల్లాలో జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్ కోరారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్-2026 షెడ్యూల్, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ అంశాలపై ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జూన్ 1 నుంచి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ లక్ష్యంగా యునీక్ ఎన్యూమరేషన్ ఫారమ్స్ ద్వారా ప్రస్తుతం నమోదైన ఓటర్ల వివరాలను ఏఐఆర్-2002 డేటాతో మేచింగ్, లింకింగ్ నిర్వహించి అర్హులు, అనర్హులను గుర్తించి ఓటరు జాబితాలను సవరించనున్నట్లు వెల్లడించారు.ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.జిల్లాలో మే 19, 2026 నాటికి 16,50,534 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1640 పోలింగ్ కేంద్రాలు ఉండగా, రేషన లైజేషన్ అనంతరం వాటి సంఖ్యను 1825కు పెంచేందుకు ప్రతిపాదించామని చెప్పారు. 81 పోలింగ్ కేంద్రాల స్థాన మార్పులు, 275 కేంద్రాల పేరు మార్పులు ప్రతిపాదించినట్లు వివరించారు.ఫారం-6, 7, 8, 6ఏలకు సంబంధించిన 1053 క్లెయిమ్‌లను నిర్దిష్ట సమయంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను డిస్కౌంట్ లను నియంత్రించాలి....



**శంఖవరం పెన్ పవర్, మే 20 :-** ఆన్లైన్ ద్వారా మందులు విక్రయాలను డిస్కౌట్లను నియంత్రించాలని మెడికల్ షాపుల యూనియన్ ప్రెసిడెంట్ ఓ రామస్వామి తెలిపారు. ఆన్లైన్ ఫార్మసీ (ఈ-ఫార్మసీ) విధానాన్ని, భారీ డిస్కౌంట్లను నిరసిస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఏఐఓసిడి ఇచ్చిన పిలుపు మేరకు శంఖవరం మరియు రౌతులపూడి గ్రామాల్లో మందుల దుకాణాలను మందుల షాపుల యజమానులు యూనియన్ ప్రెసిడెంట్ ఓ రామస్వామి ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా మూసివేసి కత్తిపూడి జాతీయ రహదారి ప్రక్కన భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను, డిస్కౌంట్లను నియంత్రించాలని,ఆన్లైన్ మెడికల్ షాపులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, సరైన డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆరోపించారు. ఏఐ ఆధారిత ఫేక్ ప్రిస్క్రిప్షన్లు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అలానే కార్పొరేట్ ఈ-ఫార్మసీలు 20 శాతం నుంచి 50 శాతం వరకు భారీ డిస్కౌంట్లు ఇస్తూ చిన్న మెడికల్ షాపులను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. తక్షణమే ఆన్లైన్ మెడికల్ అమ్మకాలను నిలిపివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓరిగంటి పాపారావు, కడారి సూరిబాబు, గాబు సూరిబాబు తోట సురేష్,మణికంఠ, కాంతారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




**జగ్గంపేట, పెన్ పవర్, మే 20:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు బుధవారం జగ్గంపేటలో కలుసుకున్నారు. సుమారు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు పలకరించుకుని సందడి చేశారు. అప్పటి ఆటలు పాటలు చదివిన చదువులు గుర్తు చేసుకుని, తమకు విద్య నేర్పిన గురువులను తలుచుకున్నారు. ఈ సందర్భంగా వారంతా భోజనాలు చేసి సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

## అసలే ఎండలు తీవ్రత--- ఆపై గంట గంటకు కరెంటు కోత



**కాట్రేనికోన,పెన్ పవర్ మే 20:**మండల కేంద్రమైన కాట్రేని కోనలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గంటకు ఒకసారి చొప్పునఅంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.తీవ్రమైన ఎండలు కాయడంతో ప్రజలు ఉక్కపోత తో అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ కోత ఎక్కువగా ఉండడంతో వినియోగదారులు దోమలతో యుద్ధం చేస్తున్నారు.

సరఫరా లో అంతరాయం: విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతున్న విషయం వాస్తవమేనని, అయితే ఇవిఅధికారిక విద్యుత్ కోతలు కాదని, సిహెచ్ గున్నేపల్లి వద్ద ఇన్సులేటర్ పేలిపోవడం వల్ల అంతరాయం ఏర్పడిందని విద్యుత్ శాఖ సిబ్బంది ఒకరు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యింది అన్నారు. కానీ యధావిధిగా సరఫరా లో అంతరాయం ఏర్పడుతూనే ఉంది. దీనికి సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వడం లేదు.

## కాట్రేనికోన లో మెడికల్ షాపుల బంద్





**కాట్రేనికోన పెన్ పవర్ మే 20:**కాట్రేనికోనలో బుధవారంమందుల దుకాణాలు మూతపడ్డాయి.

దీంతో రోగులు మందుల కొనుగోలుకు ఇబ్బందులు పడ్డారు.

ఆన్లైన్ ఫార్మసీల వల్ల మెడికల్ షాపులకు జరుగుతున్న నష్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త బంద్ పిలుపు మేరకు కాట్రేనికోనలో బుధవారం మందుల దుకాణాలు మూతపడ్డాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా కాట్రేనికోన మండలంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అయితే అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు అధికారుల ఆదేశాల మేరకు గేటు సెంటర్లోని శ్రీ శివసాయి కృష్ణ మెడికల్ షాపును విక్రయాల కోసం కొనసాగిస్తున్నారు. అత్యవసర మందులు అవసరమైన వారు అక్కడ పొందవచ్చని యూనియన్ నాయకులు తెలిపారు.

## ఖరీఫ్ సాగు పై ముందస్తు ప్రణాళిక



**జగ్గంపేట, పెన్ పవర్, మే 20:** మండలంలో మల్లిపాక, మన్యంవారిపాలెం గ్రామాల్లో బుధవారం ఎడిఏ జి.శ్రీనివాస్ ఖరీఫ్ సాగు నిమిత్తం ముందస్తు ప్రణాళిక కోసం వివిధ రకాల పంటలు వాటి యొక్క కాల పరిమితులు ఆధారంగా వచ్చేటువంటి దిగుబడులపై చర్చించారు. జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి ఎస్.నరసింహ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉందని తక్కువ వర్షపాతం ఉండడం వల్ల తక్కువ వర్షంతో కూడినటువంటి పంటలు రైతులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. చంద్రమౌళి, గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రిక, శాలిని ఎఫ్ పి ఓ, రైతులు పాల్గొన్నారు.

# డి డి ఓ ఆకస్మిక తనిఖీలు



**కాట్రేనికోన పెన్ పవర్ మే 20:** డి డి ఓ విజయభాస్కర్ బుధవారం కాట్రేనికోన మండలంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. కాట్రేనికోన గ్రామ పంచాయతీ లో "చెత్త నుండి సంపద తయారీ కేంద్రం" పరిశీలించారు. ప్రతీ బుధవారం నిర్వహించే 'స్వచ్ఛ పదం" కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం అయ్యారు. పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓలు ఎన్ శంకర నారాయణ, ఎస్ సూర్య నారాయణ రాజు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కులగణనతో పాటు ఉప-కులాల గణన జరగాలి -ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, పెన్ పవర్,మే20:**2027 జనగణనలో భాగంగా గృహ గణన మరియు జనాభా గణనతో పాటు కులగణన,దానికి అనుబంధంగా ఉప-కులాల గణన కూడా జరిగినప్పుడే దేశంలో అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.?గతంలో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్ని కులాల జనాభా, వారి సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించాలని భావించారు. తద్వారా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందుతాయనే దూరదృష్టితో, దేశవ్యాప్తంగా కులగణన జరగాలని కోరుతూ జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

?భారతదేశంలో 1931 తర్వాత పూర్తిస్థాయిలో కులగణన జరగలేదని, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ఫలాలు కొన్ని నిర్దిష్ట వర్గాలకే పరిమితం అవుతున్నాయనే వాదన ఉందని ఆయన పేర్కొన్నారు. ఉప-కులాల వారీగా గణన జరిగినప్పుడు, ఏయే కులాలు ఇంకా వెనుకబడి ఉన్నాయో స్పష్టమైన గణాంకాలు లభిస్తాయని, దీని ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ లేదా శాస్త్రీయ పంపిణీకి అవకాశం ఏర్పడుతుందని తెలియజేశారు.ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్న చివరి వ్యక్తికి చేరాలంటే,ఆ వ్యక్తి ఏ సామాజిక వర్గానికి చెందినవాడో, వారి ఆర్థిక స్థితిగతులు ఏమిటో తెలియాలి. కులగణన వల్ల వనరుల కేటాయింపులో పారదర్శకత పెరుగుతుందని ఆయన వివరించారు. విద్య, ఉపాధి మరియు రాజకీయ ప్రాతినిధ్యంలో వివిధ ఉప-కులాల వాటా ఎంత ఉందో తెలుసుకోవడం ద్వారా, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయవచ్చని, తద్వారా దేశంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం, సమాన అవకాశాలు కల్పించవచ్చని తెలియజేశారు.

## ఆన్లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి




**కాకినాడ, పెన్ పవర్,మే 20:** ఆన్లైన్లో మందుల విక్రయాలను నిలిపివేయాలని కోరుతూ అఖిల భారత కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ సమాఖ్య పిలుపు మేరకు నిర్వహిస్తున్న మెడికల్ షాపుల సమ్మెలో భాగంగా కాకినాడ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. జగన్నాథపురంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆన్లైన్ మందుల విక్రయాల వల్ల మెడికల్ షాపులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఆన్లైన్ మందుల విక్రయాల కారణంగా చిన్న మెడికల్ షాపుల వ్యాపారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆన్లైన్ మందుల విక్రయాలను నిలిపివేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలుకూరి సత్యనారాయణ,కార్యదర్శి కేదారిశెట్టి సురేష్,మందా హనుమంతరావు, వీవీవీ అయ్యన్న,జి.వరప్రసాద్,రత్న గీతారెడ్డి,పి.ఎం.వీరభద్రరావు,కేఎస్ఆర్ గుప్తా,కేఎం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ బస్సులను ఆర్టీసీ సిబ్బంది మాత్రమే నిర్వహించాలి: ఎన్ ఎం యు ఏ డిమాండ్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 20:** రాష్ట్ర ప్రభుత్వం ఏ పి ఎస్ఆర్ టి సి లో ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లచే మాత్రమే నడపాలని ఏలేశ్వరం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిమాండ్ చేసింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు డిపో కార్మికులు బుధవారం డిపో మెయిన్ గేట్ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ మేరకు ఉదయం మొదటి డ్యూటీ నుండి ప్రింటెడ్ బ్యాడ్జెస్ ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.00 గంటలకు డిపో కార్యదర్శి కె. త్రిమూర్తులు , డిపో అధ్యక్షుడు కె. కామేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందిని నిర్వహించాలి అన్నారు. శ్రీ శక్తి బస్సులలో జీరో టిక్కెట్ ఇచ్చే విధానాన్ని రద్దుచేసి మిగతా ప్రయాణికులకు టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని సిబ్బందిపై పని భారం తగ్గించాలి అన్నారు. పే రివిజన కమిటీని నియమించాలని , ఐ ఆర్ ప్రకటించాలని ,పెండింగ్లో ఉన్న 4 డి ఎ లు, లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలి అన్నారు. మే 13న ప్రభుత్వానికి , ఎండి కి ఇచ్చిన మెమో రాండంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి అన్నారు. ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ,అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలని ,పాత టి ఐ ఎం ల స్థానంలో కొత్త టి ఐ ఎం లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, డిపో కార్మికులు పాల్గొన్నారు.

# రంపచోడవరం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సర్వేకు ఏర్పాట్లు

- జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే
- ఆర్డీవో కె. స్వాతి



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మే 20 :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలవరం జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించనున్నట్లు రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. స్వాతి తెలిపారు.బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఆమె, పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో రంపచోడవరం అసెంబ్లీ పరిధిలోని 399 పోలింగ్ కేంద్రాలలో బీఎల్వోల ద్వారా ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు.ఫోటో ఎలక్ట్రోరల్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, నివాస మార్పులు, వివరాల సవరణలు, ఫోటో అప్డేషన్ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న వారు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక సహాయక కేంద్రాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడైనా వచ్చినా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సరైన వివరాలతో ఓటర్ల జాబితాలో నమోదు కావాలని పేర్కొన్నారు.

**సర్వే షెడ్యూల్ ఇలా...**

జూన్ 5 నుంచి జూలై 14 వరకు బీఎల్వోలకు శిక్షణ, జాబితా ముద్రణ
జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే
జూలై 14న పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ
జూలై 21 నుంచి అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ
జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాల పరిష్కారం
సెప్టెంబర్ 18న తుది ఓటర్ల జాబితా విడుదల

**నియోజకవర్గంలో 2.78 లక్షల ఓటర్లు**

రంపచోడవరం నియోజకవర్గంలోని 11 మండలాల్లో మొత్తం 399 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 399 మంది బీఎల్వోలను నియమించినట్లు ఆర్డీవో తెలిపారు.నియోజకవర్గంలో మొత్తం 2,78,443 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. అందులో 1,46,132 మంది మహిళలు, 1,32,293 మంది పురుషులు ఉన్నారని పేర్కొన్నారు.యాటపాక మండలంలో అత్యధికంగా 33,660 మంది ఓటర్లు ఉండగా, మారేడుమిల్లి మండలంలో అత్యల్పంగా 15,269 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. శ్రీనివాసరావు, కోసు నాగన్నదొర, షేక్ ఖాజావలి, ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సునీత, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మే 20;** ఉపాధి హామీ కార్మికులు చేసిన పనికి అనుగుణంగా వేతనాలు వారి ఖాతాల్లో సమయానికి జమ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశించారు. బుధవారం దర్భ గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులకు స్నాక్స్ మరియు శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఎండలో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు కొంత ఉపశమనం కలిగించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో అందజేశారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధి నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ అవినీతికి ఎలాంటి తావు లేకుండా అధికారులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ జాన్ వెస్లీ, కూటమి నాయకులు సాంబ ,సొసైటీ చైర్మన్ అక్కి శెట్టి విజయ్ ప్రసాద్, పైడిమాల కృష్ణ, చిలక వెంకటేశ్వరరావు, దుర్గారావు, శ్రీను ,కాంతారావు, సురేష్, బాబురావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల లో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో టీ. డబ్ల్యూ వర్క్ షాప్...




**అడ్డతీగల, పెన్ పవర్, మే20:**గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రంపచోడవరం ఆదేశాలతో బుధవారం అడ్డతీగల మండలం మరియు వై.రామవరం మండల లకు చెందిన ప్రభుత్వ పాఠశాలల (టి డబ్ల్యూ ) ఉపాధ్యాయులకు ( ఎస్జీటీ) వారికి ఒక్కరోజు వర్క్ షాప్ అడ్డతీగల బాలికల ఆశ్రమ హై స్కూల్ లో నిర్వహించరు. అడ్డతీగల మండలం నుండి 55 మంది, వై . రామవరం మండలం నుండి 25 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, పాఠశాల రికార్డ్స్ మెయింటినెన్స్, ప్రాథమిక పాఠశాల నుంచి హై స్కూల్ కి విద్యార్థులను టాగింగ్ చేయుట, అంగనవాడి నుండి 5 సంవత్సరాలు నిండిన విద్యార్థులను, ప్రాథమిక పాఠశాలలో చేర్చుకొనుట, వివిధ రకాల యాప్స్ వాటిపై అవగాహన, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిడ్స్, మధ్యాహ్న భోజన పథకం మెనూ అమలు చేయుట మరియు ఇండెంట్ సక్రమంగా పెట్టుట, హాస్టల్స్ నిర్వహణ,బాలిక విద్య, ఆరోగ్యము పై జాగ్రత్తలు, చెడు అలవాట్లు దూరంగా ఉండుట, గంజాయి నిర్మూలన అవగాహన, ఎన్రోల్మెంట్ సర్వే నిర్వహించుట, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుట, తల్లికి వందనం పథకం ,ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ పై అవగాహన కల్పించుట, పాఠశాల అడ్మినిస్ట్రేషన్ రూల్స్ పై అవగాహన కల్పించుట మొదలైన అంశాలను ఈ వర్క్ షాప్ లో ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి .శ్రీనివాసరావు, బి .ఎస్ కుమార్ ఓ.ఎస్డి, శాంతి మతి హెచ్ఎం,భీ.మంగిరెడ్డి సీ.ఎం. ఓ, బి .చిన్నబాబు ఏ టి ఓ, బి. ప్రసాద్ పి ఆర్ ఓ, శిరీష రెడ్డి జి సి డి ఓ, పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

వడదెబ్బ నివారణకు ప్రజలకు కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచనలు



**రంపచోడవరం, పెన్ పవర్, మే 20 :-** పోలవరం జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ప్రజలను కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు ఎండ తీవ్రతపై అవగాహన కల్పించి, తగిన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప ఉదయం 10 గంటల తర్వాత నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగవద్దని సూచించారు. ప్రయాణాలు చేయాల్సి వస్తే ఉదయం వేళల్లో లేదా సాయంత్రం తర్వాత మాత్రమే చేయాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల సమయంలో బయట సంచరిస్తే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.రోడ్లపై విక్రయించే రంగు పానీయాలు, కలుషిత ఆహారం తీసుకోవద్దని, మాంసాహారం తగ్గించాలని, మద్యం సేవనానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఎండ వేళల్లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేయరాదని హెచ్చరించారు. నలుపు రంగు దుస్తులు వేడిని ఎక్కువగా ఆకర్షిస్తాయని, కాబట్టి కాటన్ దుస్తులు ధరించడం మంచిదని చెప్పారు.వేసవిలో తరచూ మంచినీళ్లు తాగడంతో పాటు మజ్జిగ, నిమ్మరసం, పల్లరసాలు, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే నీడ ప్రదేశానికి తరలించి, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు ఇవ్వాలని, పరిస్థితి విషమిస్తే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ఎండ తీవ్రతకు సంబంధించిన సమాచారం కోసం జిల్లా కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 7702831559 ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కే. స్వాతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో క్రీడా నైపుణ్యాల పెంపుకే సమ్మర్ కోచింగ్ క్యాంపులు

బందపల్లిలో క్రీడల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ కె. దినేష్ కుమార్





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే :-** పోలవరం జిల్లాలో యువతకు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రీడల కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.బుధవారం రంపచోడవరం మండలం బందపల్లి ఆశ్రమ పాఠశాల హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్రీడల కోచింగ్ క్యాంపును కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు, యువతకు వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే ఈ శిబిరంలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో అనుభవజ్ఞులైన కోచ్‌లు శిక్షణ ఇస్తారని చెప్పారు.శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందేలా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దడమే ఈ సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్, విలువిద్య కార్యక్రమాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు.జిల్లాలోని గ్రామ కంతాల భూములు, ప్రభుత్వ భూములను ఉపాధి హామీ పథకం ద్వారా చదును చేసి యువత క్రీడలు ఆడుకునేలా మైదానాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, తహసీల్దార్ సిహెచ్ బాలాజీ, ఫిజికల్ డైరెక్టర్లు కే తిరుపతిరావు, కే పోతురాజు, క్రీడాశాఖ అధికారులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మోడల్ స్కూల్‌లో ఎన్రోల్మెంట్ డ్రైవ్




**పెన్ పవర్, ఉంగుటూరు, మే 20:**ఉంగుటూరు మండలం కొత్తగూడెం మోడల్ స్కూల్‌లో విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా బుధవారం సాయంత్రం ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కర్రి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టారు.

ఈ డ్రైవ్‌లో ఏలూరు జిల్లా డి.వై.ఈ.ఓ మరియు ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారిణి నిమ్మగడ్డ రవీంద్ర భారతి, ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి–2 పయ్యావుల సాయి బాబు పాల్గొని ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించారు.

ఈ సందర్భంగా నిమ్మగడ్డ రవీంద్ర భారతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతోందని తెలిపారు. అలాగే ఉచితంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఐరన్ మాత్రలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మన ఊరి బడిని కాపాడాలని ఆమె కోరారు.

మండల విద్యాశాఖాధికారి–2 పయ్యావుల సాయి బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాం, షూస్, సాక్సులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఆటపాటలతో కూడిన బోధన విధానంతో అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్య అందిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎం.పీ.టి.సి గంటా ఉషారాణి, గ్రామ పెద్దలు ఇమ్మని గంగాధరరావు, కొరపాటి లక్ష్మణరావు, ఎస్.ఎం.సి చైర్మన్ కోమటి దేవి, ఉపాధ్యాయులు ఎన్.ఝాన్సీ రాణి, ఆకుల భవానీశ్వరరావు, పి.వి.కన్నారావు, యుటిఎఫ్ నాయకులు కూనా రాంబాబు, అల్లు శ్రీను, సి.ఆర్.ఎం.టి ఉప్పుల నాగేంద్ర, అంగన్వాడీ టీచర్లు సుబ్బలక్ష్మి, తల్లిదండ్రులు వజ్జి రాధాకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జలధార -- జలహారతి పనులను వేగవంతం చేయాలి

- ప్రతి వర్షపు నీటి బొట్టును సంరక్షించేలా చర్యలు : జిల్లా కలెక్టర్



**గంగవరం, పెన్ పవర్, మే 20 :**పోలవరం జిల్లాలో "జలధార -- జలహారతి" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ఈ ఏడాది కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టును ఎక్కడికక్కడ కట్టడి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. చెరువులు, ఫీడర్ ఛానళ్ల ద్వారా నీటిని నిల్వ చేసి ఉపాధి హామీ పథకం పనులతో భూగర్భ జలాలు పెరిగే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు.బుధవారం గంగవరం మండలంలోని నెల్లిపూడి తదితర ప్రాంతాల్లో జలధార పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాలపల్లి చెరువు పూడికతీత పనులను తనిఖీ చేసి పనుల పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. నెల్లిపూడి పంచాయతీలో గుర్తించిన మొత్తం ఐదు జలధార పనులను జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచే దిశగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత గ్రామాల సచివాలయాలను కూడా జిల్లా కలెక్టర్ సందర్శించారు. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఆయన వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏపిడీ ఎల్. రాంబాబు, ఎంపీడీవో వై. లక్ష్మణరావు, ఏపీవో ఎం.కె.ఎస్. ప్రకాష్, జేఈ పద్మనాభం, తదితర అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com